విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
గురువారం 21 ఆగష్టు 2025

# ఆ....సీఐతో వేగలేక ఉన్నాం..?

- పి.ఆర్ చట్టాలను దిక్కరిస్తూ.. సర్పంచ్ పైనే వేధింపులా
- జి.పి అభివృద్ధికి అడ్డంకిగా మారిన...సిఐ
- ప్రజా ప్రతినిధులు అంటే కనీస గౌరవం లేదా




కూడేరు, ఆగష్టు 20 (అనంత ప్రభ)

కూడేరు మండల ఇప్పేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఓబులేసు, తన పంచాయతీలో ఇటీవల జరుగుతున్న అభివృద్ధి పరిణామాలపై బుధవారం రోజున అనంతపురంలోని ప్రెస్ క్లబ్ లో మీడియాతో సమావేశాన్ని నిర్వహించారు. పంచాయతీరాజ్ చట్టంలోని స్వయంప్రతిపతి గల సర్పంచ్ అధికారాలను కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కాల రాస్తున్నారంటూ పంచాయతీరాజ్ చట్టాలను కూడా తెలుసుకుంటే ఎందుకైనా మంచిదని తెలిసి చేస్తున్నారో మరి తెలియక చేస్తున్నారో , లేక ఉన్నత అధికారుల మెప్పు కోసం చేస్తున్నారో లేదా ఉన్నత పదవుల ఆశయాల కోసం చేస్తున్నారో ..అర్థం కావడం లేదని నేను గ్రామాన్ని అభివృద్ధి చేయడం వల్లనే నన్ను రెండుసార్లుగా గ్రామప్రజలు సర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగిందని గ్రామ అభివృద్దే లక్ష్యంగా పంచాయతీరాజ్ చట్టాలను ఉపయోగిస్తూ గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని నేను 70 సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్న స్థానిక పోలీసులను ఇంతవరకు చూడలేదని ఏది ఏమైనా ఈ సర్కిల్ ఇన్స్పెక్టర్ తో ఏగలేక పోతున్నామని నాపై బాధ్యతగా నాకు సర్పంచ్ పదవిని కట్ట పెట్టిన నా ప్రజలకు గ్రామపంచాయతీని ఎలా అభివృద్ధి చేయాలో అభివృద్ధికి

అడ్డంకిగా మారిన సీఐపై నిర్వాకంపై త్వరలోనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని అవసరమైతే ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీని ఎలా అభివృద్ధి చేయాలో అభివృద్ధికి అడ్డంకిగా మారిన కొందరు మండల స్థాయి అధికారుల నిర్వాకాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని... సర్పంచ్ కు సుపీరియర్ ఎవరో జిల్లాఉన్నత స్థాయి అధికారులు తేల్చాలంటూ సర్పంచ్ ఓబులేసు వాపోయారు. ఇప్పేరు గ్రామపంచాయతీలో ఇటీవల ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత గ్రామం గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ఆశయాల మేరకు పనిచేస్తున్నామని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సెక్రటరీల సూచన మేరకు గ్రామపంచాయతీలో పనులు చేస్తూ వస్తున్నామని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి రోడ్లు అక్కడక్కడ గుంతల పడి ప్రజా సౌకర్యానికి స్థానిక గ్రామంలో ప్రజలు రద్దీగా పారడే చోట, అసౌకర్యంగా ఉన్నచోట గుంతలు పడిన చోట పంచాయతీ అభివృద్దే లక్ష్యంగా ఇప్పేరు గ్రామ చెరువు మట్టిని స్థానికంగా పంచాయతీ గ్రామంలో పలు ప్రభుత్వ కార్యాలయాలకు ఆర్డిటి స్కూల్ ,కు , దేవాలయాల చుట్టూ నీరు నిలిచే చోట మట్టిని తోలుతు అభివృద్ధి చేస్తుండగా కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు పంచాయతీరాజ్ చట్టాల ధిక్కరిస్తూ స్వయంప్రతిపతి కలిగిన ప్రథమ పౌరుడు అయినటువంటి ఒక ప్రెసిడెంట్ ప్రజా ప్రతినిధి అనేది కూడా చూడకుండా అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండా విచిత్రమైన పదజాలంతో దూషిస్తూ జెసిపి పోలీస్ స్టేషన్లో పెట్టాలంటూ గ్రామ సర్పంచ్ ఆయిన ఓబులేసు అనే నన్ను వేధిస్తూ పోలీస్ స్టేషన్కు జెసిబి ని తీసుకువచ్చి అక్కడే పోలీస్ స్టేషన్లో పెట్టుకుని మైనింగ్ అధికారులకు జరిమానా కట్టాలంటూ పదేపదే ఒత్తిడి గురి చేస్తూ కూడేరు పోలీస్ స్టేషన్ నుండి మైనింగ్ కార్యాలయానికి ఫైల్ పంపి అక్కడ జరిమానా కట్టి రసీదు తీసుకుని వస్తే జెసిపి ని బయటకు పంపుతామంటూ ఆదేశాలు జారీ చేయడంతో చేసేదేమీ లేక జరిమానా కట్టాల్సి వచ్చిందని సర్పంచ్ ఓబులేసు అన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల

మేరకు గ్రామ సర్పంచ్ గా గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న కూడా సీఐ పర్మిషన్ తీసుకోవాలా అని సర్పంచ్ వాపోయారు. స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ కి స్వయం ప్రతిపత్తి ఉన్నప్పటికి గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ప్రత్యేక అధికారాలు ఉన్న అవేమీ లెక్క చేయకుండా గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటూ సర్కిల్ ఇన్స్పెక్టర్ జెసిపి ని సీజ్ చేయడం ఏంటని సర్పంచ్ ఓబులేష్ వాపోయారు. ఎక్కడైనా అక్రమ మట్టి తరలిస్తే మట్టి ట్రాక్టర్లను గాని, టిప్పర్లను గాని, పట్టుకోవడానికి జిల్లా స్థాయిలో విజిలెన్స్ అధికారులను, మైనింగ్ అధికారులను నియమించారు. ఆ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన లేకపోయినప్పటికీ మండలంలో అంతా నా ఇష్టం అడిగేది ఎవరు అన్నట్టుగా ఉత్సాహంగా సీఐ వ్యవహరిస్తూ మైనింగ్ అధికారులు చేసే పని కూడా కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చేయడమేంటని సర్పంచ్ అన్నారు.ఏదైనా అక్రమమో.. ఏది సక్రమము అర్థం కావడం లేదని మైనింగ్ చేస్తూ అక్రమంగా మట్టిని తరలిస్తే విజిలెన్స్ అధికారులు ట్రాక్టర్లను జెసిపిలను సీజ్ చేసి జరిమానా విధించే అధికారం ఆ మైనింగ్ అధికారులకు విజిలెన్స్ అధికారులకు ఉంటుంది కానీ అలాంటిదేమీ లేకుండా పంచాయతీ పరిధిలో సర్పంచ్ కు ఉండే అధికారాలు స్వయం ప్రతిపత్తిని కూడా తెలుసుకోకుండా వ్య

వహరించడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకే మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ అధికారుల, సూచన మేరకు గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ఉన్నటువంటి గ్రామ సర్పంచ్ జెసిపిలను సీజ్ చేసే అధికారం మీకు ఎవరిచ్చారని.. జెసిపిని పోలీస్ స్టేషన్ లో పెట్టడమేంటని సర్పంచ్ ఓబులేసు ప్రశ్నించారు. మండలంలో అక్రమ మైనింగ్ బండ్లు సీజ్ చేసే విషయానికి వస్తే మండల వ్యాప్తంగా అక్రమ మైనింగ్ వ్యాపారస్తులు యదేచ్ఛగా ఇసుక రీచ్ ల నుండి వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లు నిత్యం మీ పోలీస్ స్టేషన్ల ముందే కదులుతూ ఉన్నా.. ఒకటైన సీజ్ చేశారని ఆయన ప్రశ్నించారు. మండలంలో ఇసుక రీచ్ ల నుండి వందలాది ట్రాక్టర్లు జిల్లా కేంద్రానికి తరలుతూ ఉన్న ఆ అక్రమ మైనింగ్ వ్యాపారస్తుల ఇసుక ట్రాక్టర్లను టిప్పర్లను సీజ్ చేయకపోవడంలో మీ ఆంతర్యం ఏమిటి సర్పంచ్ ఓబులేసు ప్రశ్నించారు. కొండ,గుట్టలో ఉన్నటువంటి పెద్దపెద్ద రాళ్లను జిల్లా కేంద్రానికి ఇతర జిల్లాలకు మీ పోలీస్ స్టేషన్ ముందే తరులుతూ ఉన్నటువంటి మీ పరిధిలోని సీసీ కెమెరాలు గాని కళ్ళు మూసుకున్నాయా అని సర్పంచ్ ప్రశ్నించారు. మాకు ఒక ప్రెసిడెంట్ కు పంచాయతీరాజ్ చట్టంలో గ్రామాల అభివృద్ధికై మినహాయింపులు కూడా ఉన్నాయని అది మరిచి సర్పంచులను అనేది కూడా కనీస గౌరవం లేకుండా పోలీస్ స్టేషన్ నుండి బయటకు వెళ్ళు నువ్వు...అనే అధికారం సీఐగా మీకు ఎవరు ఇచ్చారంటూ సర్పంచ్ ప్రశ్నించారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే గ్రామంలో వర్షానికి నీరు నిలిచినటువంటి స్థలాలలో గుంతలు పూడ్చుతాఉన్నామని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ లోని పంచాయతీరాజ్ చట్టంలో సర్పంచ్ కున్నటువంటి అధికారాలను సీఐ కాలరాస్తున్నారంటూ సర్పంచ్ మండిపడ్డారు. జెసిపి ను పోలీస్టేషన్లో పెట్టడంపై గ్రామపంచాయతీ అభివృద్ధిని అడ్డుకోవడంపై త్వరలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని సర్పంచ్ ఓబులేసు అన్నారు

## ధర్మవరం ఆర్డిటి గ్రౌండ్లో అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 ఘనంగా ప్రారంభం

ధర్మవరం, ఆగష్టు 20 (అనంత ప్రభ)

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా ధర్మవరం ఆర్డిటి గ్రౌండ్లో నిర్వహిస్తున్న అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 నేడు ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, ధర్మవరం మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ లు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించిన అనంతరం, డీఎస్పీ హేమంత్ కుమార్ టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో పోతుకుంట బ్లూ కాప్స్ మరియు టీమ్ ఛత్రపతి జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో పోతుకుంట బ్లూ కాప్స్ జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన తలారి మోహన్ కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తరువాత బీజేపీ సీనియర్ నాయకులు శ్యామ్ రావు టాస్ వేసి రెండవ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో సేవ్ ఫార్మర్స్ జట్టు ఘనంగా రాణించి గని - లెవెన్ జట్టుపై 52 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఇర్ఫాన్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ, మంత్రి సత్యకుమార్ యాదవ్ లా జన్మదినాల సందర్భంగా ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించడం ఎంతో గర్వకారణం. యువతలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్య చైతన్యం మరియు టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యం. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం యువతకు భవిష్యత్తులో



మరిన్ని క్రీడా సదుపాయాలను కల్పించేందుకు బీజేపీ కట్టుబడి ఉంది అని తెలిపారు. టోర్నమెంట్ సీజన్-2లో మరిన్ని ఉత్కంఠభరితమైన పోరులు జరగనున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో ఈ టోర్నమెంట్ కీలక పాత్ర పోషిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, డిఎస్పి హేమంత్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి ఓబులేసు, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ధర్మవరం ఆర్డిటి ఏ.టి.ఎల్. శ్రీనివాసులు, కోచ్ రాజశేఖర్, కోచ్ పృధ్వి, కోచ్ అనిల్, బిజెపి నాయకులు అంబటి సతీష్, శ్యామ్ రావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, గంగాధర్, చిన్న లింగమయ్య, అంజి, కృష్ణాపురం జమీర్, సోమ్లా నాయక్, భాను,రాధమ్మ, మహాలక్ష్మి, శారద, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సన్నాహాలు జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

అనంతపురం, ఆగష్టు 20 (అనంత ప్రభ)

ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్.సి.టి.పి.సి)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించేందుకు స్థానిక జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) బుధవారం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ సందర్శించారు. అనంతరం డి.టి.సి, పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్ లు, కిచెన్, జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్ ను పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

అలాగే, డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ గారు, సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం, శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్ మరియు ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే గ్రౌండ్ పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్, డ్రిల్ ఏరియా వంటి అంశాలను కూడా



పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మౌలిక వసతుల ఏర్పాటుకి ప్రత్యేక శ్రద్ధ అవసరమని, పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ గారి వెంట డి.టి.సి డి.ఎస్.పి డి.టి.సి సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, తదితరులు ఉన్నారు

## సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి. కేశవరెడ్డి

ఉరవకొండ, ఆగష్టు 20 (అనంత ప్రభ)

పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ద్యేయంగా నిత్యము మిలిటెంట్ పోరాటాలుచేస్తున్న శ్రమజీవుల భారతకమ్యూనిస్టు పార్టీ 28వ రాష్టమహసభలు ఒంగోలు కేంద్రములో ఈ నెల20తారీఖునుండి 25వతేదీవరకు ఘనంగా జరుగుతున్నాయని ఈ మహా సభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. కేశవరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఆయన ఉరవకొండలో విలేకరులతో మాట్లాడుతూ దున్నేవానికి భూమిహక్కులు కల్పించాలని, పేదలకు సమానహక్కులుకల్పించాలని, శివాయజమభూములుపేదలకుపంచాలని, మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. ఉద్యమాలపోరుబాటలో అనేకమంది అమరులయ్యారని వారు త్యాగాలను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర మహసభలలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రైతాంగ సంక్షేమం, కరువు, జిల్లాలో నీటి ప్రాజెక్టుల కు నిధులు, చెరువులకు నీరు,




రైతుల పండించిన పంటలకు మద్దతుధర, పంటలభీమా, అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు, పక్కాగృహాలు తదితర అనేక అంశాలను మహసభలదృష్టికీ తీసుకెళ్తామని తెలిపారు. అక్కడ తీర్మాణలలో పాలుపంచుకోని ఉద్యమకార్యాచరణాన్ని ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు శ్రమజీవులు, సీపీఐనాయకులు కార్యకర్తలు, వామపక్షసానుభూతిపరులు, తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోపార్టీ జిల్లా సమితి సభ్యులు చెన్నరాయుడు. సంగప్ప. సుల్తాన్, మల్లారాయుడు నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

అనంతపురం, ఆగష్టు 20 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,రిడ్స్ అనంతపురం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శారద స్కూల్ ,అనంతపురం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ జిల్లా సూపర్‌వైజర్ జి.వి. రమణ గారు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి



సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017,ఎఆర్టి మందులు, ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చేతుల మీదుగా నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

ఆత్మకూరు, ఆగష్టు 20 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం గొరిదిండ్ల గ్రామంలో రైతుల మరియు గ్రామస్థుల విద్యుత్తో తీవ్రమైన కష్టాలు పడుతుండడంతో వారి సమస్యను గుర్తించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ గురువారం 21/08/2025వ తేదీన మధ్యాహ్నం 12:45 గొరిదిండ్ల గ్రామంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చేతులమీదుగా ప్రారంభోత్సవం జరుగుచున్నది. కావున ఆత్మకూరు మండలం నాయకులు క్లస్టర్లు ఇన్చార్జిలు గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు టిడిపి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ బోయి గంతి శ్రీనివాసులు తెలియజేశారు.



## బాల వారి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న బాల రమేష్ బాబు




యాడికి, ఆగష్టు 20 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు బాల నరసింహులు కుమారుడు బాల చైతన్య మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి యాడికి మండల వైసీపీ సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూటూరు భాస్కర్ రెడ్డి, వేళ్ళబోయిన వెంకటేష్, శేఖర్ రెడ్డి, సుద్దల మహేష్, ఎరికలప్ప, వలిపిరాజు తదితరులు పాల్గొన్నారు

## చిట్టెంరెడ్డి వారి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎంపీపీ దంపతులు



యాడికి, ఆగష్టు 20 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో చిట్టెంరెడ్డి బాల్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి యాడికి మండల ఎంపీపీ బొంబాయి ఉమాదేవి రమేష్ నాయుడు దంపతులు మరియు ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ గృహప్రవేశ వేడుకల్లో ఎంపీటీసీ సభ్యులు వెంకట నాయుడు, గొద్దుమర్రి రామ్మోహన్, వార్డు సభ్యులు తిరుపతి, పేరం పరమేశ్వర్ రెడ్డి, బాల పెద్దయ్య, నరేంద్ర మరియు వైసీపీ నాయకులు దండు రాముడు, గుర్రాల కంబగిరి, గజ్జి రాముడు, శివయ్య తదితరులు పాల్గొన్నారు

## పవిత్ర వివాహ వేడుకకు హాజరైన నూతన తెదేపా నాయకులు



కూడేరు, ఆగష్టు 20 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు పాఠశాల విద్యకమిటీ మాజీ చైర్మన్ సి.చెన్నయ్య కూతురు పవిత్ర వివాహం స్థానిక మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి సన్నిధిలో టీటీడీ కళ్యాణ మండపం నందు వివాహం వైభవంగా జరిగింది. వివాహ కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, మండల తెదేపా నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మండల కన్వీనర్ మురళి, ప్రధానకార్యదర్శి శివయ్య టీడీపీ మండల నాయకులు జయప్రకాష్ గౌడ్,బాట వెంకటేష్ పుట్టానరేష్,ముట్టల అక్కులప్ప. అరవకూరు టీడీపి గ్రామ కమిటీ అధ్యక్షులు అంకె శ్రీరాములు,మాజీ సర్పంచ్ వెంకటరాముడు,బండి అంజి బంది సంగప్ప,ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్,బొగ్గు అశోక్,బట్టి సంగప్ప, పూజారిసుబ్బారాయుడు, బందిసూరి,కురుగుంట బాలక్రిష్ణ,గిరి, మూర్తి,కృష్టప్ప. సుబ్బారాయుడు. వీరితోపాటు పలువురు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## పీఏబీఆర్ జలాశయంలో ప్రస్తుత నీటిమట్టం



కూడేరు, ఆగష్టు 20 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు పెన్నాహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు హంద్రీనీ నుండి దిగువకు నీటిని విడుదల చేయడంతో బుధవారం రోజున (హెచ్ ఎన్ ఎస్ ఎస్) నుండి 1107 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలియజేశారు. మోపిడి హెచ్.ఎల్.సి కాలువ ద్వారా పీఏబీఆర్ కు రోజుకు 98 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా పీఏబీఆర్ ఎడమ కాలువకు 35 క్యూసెక్కులు, పవర్ జనరేషన్ కు15 క్యూసెక్కులు, తాగునీటి కోసం 55 క్యూసెక్కులు వృధా 25 క్యూసెక్కులు ప్రజాప్రయోజనాల కోసం మొత్తం 130 క్యూసెక్కులు వినియోగిస్తుండగా రిజర్వాయర్ లో ప్రస్తుత నీటిమట్టం 4.214 గా ఉన్నట్లు పెన్న అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీదేవి తెలిపారు.

## బిజెపి కి పెన్నహోబిలం దేవస్థాన చైర్మన్ కేటాయించాలి




ఉరవకొండ, ఆగష్టు 20 (అనంత ప్రభ)
పదవుల కేటాయింపులో సమతుల్యత పాటించటం లేదు. కూటమి భాగస్వామ్య పార్టీలైన బిజెపి జనసేనకు సైతం పార్టీ పదవులు అప్పగించాలి. ప్రవేశపెట్టిన 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలుపరచే క్రమంలో పెన్నహోబిలం దేవస్థాన పాలకమండలి చైర్మన్ పదవిని బిజెపి మహిళా మోర్చా నాయకురాలు దగ్గుపాటి సౌభాగ్యకు అప్పగించాలని బిజెపి నేతలు కార్యకర్తలు డిమాండ్ చేశారు.
మార్కెట్ యార్డు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, పెన్నహోబిలం కమిటీ చైర్మన్, సింగిల్ విండో అధ్యక్ష స్థానాల కేటాయింపులో కూటమి పార్టీల నేతలకు తప్పకుండా కల్పించాలని కూటమి పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అధిష్టానానికి కట్టుబడి ఉండి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయించామన్నారు. బిజెపి పార్టీ నాయకులకు నామినేట్ పదవులు ఒకటి కూడా ఇవ్వకపోతే తమకు కూటిమి ప్రభుత్వం అన్యాయం అవుతుందన్నారు.

## అక్రమంగా డబ్బులు డ్రా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోండి



యాడికి, ఆగష్టు 20 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో ఇన్చార్జి పంచాయతీ అధికారి శశికళ ఆధ్వర్యంలో సర్పంచ్ పందు అనురాధ అధ్యక్షతన బుధవారం సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ వార్డు సభ్యులు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసా చంద్రమోహన్ మరియు వార్డు సభ్యులు ఇంచార్జ్ పంచాయతీ అధికారి శశికళ గారికి వినతిపత్రం అందజేస్తూ యాడికి మేజర్ గ్రామపంచాయతీ నందు గత మూడు నెలలుగా పనులు చేయకపోయినా ట్రెజరీ నుండి డబ్బులు డ్రా చేయడం జరిగిందని దీనిపై పలు పార్టీల వారు అధికారులకు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ స్పందించడం లేదని, వీటిపై ట్రెజరీ ద్వారా డ్రా అయిన డబ్బులు ఎవరి ఖాతాలో జమ అయినది వాటిపై మాకు వివరణ కావాలని అదేవిధంగా యాడికి పంచాయతీ పరిధిలో ఏమైనా బిల్లులు కానీ తీర్మానాలు చేసే ముందు పాలకమండలి అయిన ఉపసర్పంచ్ వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఒప్పందం మేరకే బిల్లులు కానీ తీర్మానాలు కానీ చేయాలని మరియు ప్రజా సమస్యల కోసం ఏవైనా అత్యవసర నీటి సమస్యలు మోటార్ రిపేరీ డ్రైనేజీ శానిటేషన్ మొదలైన పనులకు పాలకమండలి ఎప్పటికీ ఇబ్బందులు పెట్టకుండా ప్రజా సమస్యలను తీర్చడానికి ముందుంటామని, వీటిపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి కూడా తెలియపరచి గత మూడు నెలలుగా ట్రెజరీ ద్వారా అక్రమంగా డబ్బులు డ్రా చేసిన వారిని నిర్ధారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ సిబ్బంది లక్ష్మేంద్ర శ్రీనివాసులు, విజయ్ వార్డు సభ్యులు పరమేశ్వర్ రెడ్డి, బాల పెద్దయ్య, శ్రీధర్, తిరుపతి, నాగేంద్ర, రామచంద్ర, శ్రీరాములు, లక్ష్మీదేవి, నాగభూషణం, పద్మావతి, సుధారాణి, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు

## వినాయక మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోండి




యాడికి, ఆగష్టు 20 (అనంత ప్రభ)
యాడికి మండలంలో వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని యాడికి సిఐ ఈరన్న సూచించారు. బుధవారం యాడికి పోలీస్ స్టేషన్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ ఈరన్న ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు మరియు వినాయక మండపాల కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రజలంతా కలిసిమెలిసి ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, అందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని మండపాలకు విద్యుత్తును సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద ఇన్చార్జులు అందుబాటులో ఉండాలని, డీజే లకు అనుమతి లేదని, వినాయకుని ఊరేగింపు సమయంలో ఎటువంటి శబ్ద కాలుష్యానికి అనుమతులు లేవని, నిమజ్జనం సమయంలో చిన్న పిల్లలను దూరంగా ఉంచి జాగ్రత్తగా వినాయక నిమజ్జనం చేయాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వినాయక ఉత్సవ వేడుకలను నిర్వహించుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, విశ్వనాథ్, తిరంపురం నీలకంఠ, మాయకుంట్ల నారాయణస్వామి, పేరం పరమేశ్వర్ రెడ్డి తదితర మండల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## దివ్యాంగుల పెన్షన్లలో అర్హులకు అన్యాయం జరగదు, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



శింగనమల, ఆగష్టు 20 (అనంత ప్రభ)
వికలాంగుల పెన్షన్ల విషయంలో అర్హులైన వారికి ఎటువంటి అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాను. కొంతమంది అర్హులైన వారి పెన్షన్లు పొరపాటున ఆగిపోయినట్లు మా దృష్టికి వచ్చింది వారు ఆందోళన చెందనవసరం లేదు. వారి సమస్యలను కూడా పూర్తి స్థాయిలో పరిశీలించి, తగిన న్యాయం చేయడం జరుగుతుంది.
కొంతమంది వికలాంగులు అనర్హులైన వారికి వయస్సు 60 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయబడును, ఇంకనూ అనర్హుల్లో కొంతమంది వితంతువులు ఉన్నారు వారికి కూడా త్వరలోనే అవకాశం కల్పిస్తారు, ఎవరైతే అనర్హతలో ఉండి వృద్ధాప్య పెన్షన్ కి అర్హులో అటువంటివారు రివెరిఫికేషన్ కి వెళ్ళనవసరం లేదు మరియు 18 సంవత్సరాల నటువంటి దివ్యాంగులైన పిల్లల పెన్షన్లు తాత్కాలికంగా నిలుపుదల చేయడమైనది కనుక ప్రస్తుతానికి వీరికి నోటీసులు ఇవ్వరు.
ఈ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రభుత్వం కేవలం అనర్హులను తొలగించడానికి మాత్రమే చేపట్టడం జరిగింది. కానీ అర్హులైన వారికి అక్కడక్కడ అన్యాయం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేసే బాధ్యతను మా కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.
అందుకే అర్హులైన వారికి మరొక అవకాశం ఇస్తున్నారు. మీ పెన్షన్ పొరపాటున ఆగిపోయిందని భావిస్తున్న వారు ఆందోళన చందనవసరం లేదు,మీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో అర్జీ సమర్పిస్తే, మళ్లీ పరిశీలించి మీకు న్యాయం చేస్తారు.

## విద్యాశాఖ అసమర్ధత వల్లె డీఎస్సీ లో అనేక తప్పిదాలు, జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్




కూడేరు, ఆగష్టు 20 (అనంత ప్రభ)
రాష్ట్రంలో ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్ష నిర్వహణలో డీఎస్సీ పరీక్షలు పట్టు సాధించాలని ఎంతోమంది విద్యార్థులు ఎంతో కష్టపడి చదివారని విద్యార్థుల యొక్క డీఎస్సీ ఆశయాలను రాష్ట ప్రభుత్వ నీరుగార్చిందని ప్రభుత్వ అసమర్ధ వల్లే డీఎస్సీలో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నాయని జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి మండిపడ్డారు.
మొత్తం 16347 పోస్టులకు సంబంధించి 3. 12 లక్షల మంది అభ్యర్థులు డిఎస్సీ పరీక్ష రాశారు ఈ పరీక్ష ఫలితాలను ప్రకటించే సందర్భంలో గతంలో రోల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ రోస్టర్ను పరిగణంలోకి తీసుకుని అభ్యర్థులకు వచ్చిన మార్పులను చూపుతూ మెరిట్ లిస్టును విడుదల చేసేవారు రాష్ట్రంలో మొత్తం అభ్యర్థులంతా ఆ మెరిట్ లిస్టులను పరిశీలించుకునేందుకు వీలు కల్పించేవారు పోస్టు అన్నిటిని భర్తీ విషయంలో పారదర్శకంగా జరగాలని గతంలో ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి కానీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి సారధ్యంలో కూటం ప్రభుత్వంలో విద్యావ్యవస్థలను తలకిందులయ్యాయి. డీఎస్సీ పరీక్ష రాసిన అభ్యర్థుల మెరిట్ లిస్టును కూడా ప్రకటించేందుకు ప్రభుత్వం ఇష్టపడటం లేదనీ నేరుగా అభ్యర్థులకు మెసేజ్ పంపి వారి టీచర్ పోస్టులకు ప్రక్రియకు వచ్చేలా నిబంధనలు మార్చారని దీనివల్ల ఏ అభ్యర్థికి ఎన్ని మార్కులు వచ్చాయి. మెరిట్ లిస్టులో తమ ఏ స్థానంలో ఉన్నాము కూడా పరీక్ష రాసిన అభ్యర్థులకు తెలియదని గతంలో ఉన్న పారదర్శక విధానాన్ని ఎందుకు కూటం ప్రభుత్వం మారుస్తుందని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. టీచర్ భర్తీలో భారీ కుట్రలు మధ్య
టీచర్ పోస్టులకు కూడా గట్టు చూపడం కాకుండా అమ్ముకునేందుకు వీలుగా మెరిట్ లిస్టును ప్రకటించకుండా తమకు కావాల్సిన వారికే మెసేజ్లు పంపి పోస్టులను అమ్ముకునేందుకు ఎట్లా జరుగుతుందని ఆందోళన అభ్యర్థులలో వ్యక్తం అవుతుంది. ఇప్పటికే డీఎస్సీ కిలో పలు తప్పులున్నాయి. వాటిని సవరించాలని అభ్యర్థులు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చిన స్పందన లేదు. దీనిపై కొందరు అభ్యర్థులు కోర్టును కూడా ఆశ్రయించారు దీనిపై విచారణ జరుగుతుంది ఈ లోగానే పోస్టులను గుర్తుచేప్పుడు లేకుండా భర్తీ చేయాలని తపనతో కూటం ప్రభుత్వం అన్ని నిబంధనలను నీరుగార్చి ఇష్టాను రాజ్యంగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికే టెట్కు సంబంధించి మార్కుల సవరణ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. టెట్లో వచ్చిన మార్కులతో డీఎస్సీ లో 20 మార్కులకు వెయిటేజ్ ఉంది. డీఎస్సీ ఫలితాలు నిలబడే ముందు దాదాపు 60 వేల మంది టెట్ టెట్ మార్కులు సవరణలకు అవకాశం ఇవ్వడం కూడా అభ్యర్థుల్లో అనుమానాలు కలిగిస్తుంది. డీఎస్సీ అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడే ఈ విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని వైయస్సార్ విద్యార్థి భాగం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థి భాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నిశాంత్ రెడ్డి నగర అధ్యక్షుడు కైలాష్, నాయకులు కుల్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు

## వినాయక చవితి కొత్త రూల్స్ సిఐ కౌలుట్లయ్య



శింగనమల, ఆగష్టు 20 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో వినాయక చవితికి కొత్త రూల్స్ గురించి వివరించిన సిఐ కౌలుట్లయ్య ఎస్సై విజయ్ కుమార్ ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గతంలో వినాయక చవితి ప్రతిష్ఠకై ప్రభుత్వానికి చలానా కట్టాల్సింది అయితే ఈ సంవత్సరం ఇటువంటి ఫీజులు లేకుండా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవచ్చని తెలిపారు అలానే ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే వినాయక చవితి విగ్రహాలకు పర్మిషన్లు ఇస్తామని తెలిపారు చట్టపరమైన పర్మిషన్లు లేకుండా వినాయకుడు విగ్రహము ప్రదేశించడానికి అనుమతులు ఇవ్వమని తెలిపారు అలానే ఫైర్ పరిమిషన్ లోకల్ పెద్దమనుషులు మరియు డీజే పర్మిషన్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు నిమజ్జనం రోజు అనుమతులు లేకుండా టీజీలు లాంటివి పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా చేయకూడదని అన్నారు అలానే వినాయక చవితి పండుగ దినాలు కేవలం మూడు రోజులు మాత్రమే జరుపుకోవాలని సూచించారు మరియు సందులలో వాహనాలకు వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా వినాయకున్ని ప్రతిష్ఠించుకోవాలని తెలిపారు పై తెలిపిన వివరాల మేరకు వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని సింగనమల మండల గ్రామస్తులకు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## దోమల దినోత్సవం ర్యాలీ




ఉరవకొండ, ఆగష్టు 20 (అనంత ప్రభ)
ప్రపంచ దోమల దినోత్సవ సందర్భంగా వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తేజేశ్వరి , ఆధ్వర్యంలో సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు దోమల పుట్టకుండా, మరియు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు , పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తి గత పరిశుభ్రత గురించి ప్రజలకు తెలియజేస్తూ, దోమల పెరుగుదలను అరికట్టడానికి తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఇందులో డాక్టర్,సర్ధార్ వలి ఆరోగ్య పర్యవేక్షకులు నాగశంకర్ , సుశీల ,ఫార్మసిస్ట్ రామచంద్ర నాయక్, ఎల్ టి ,లలిత, ఎం పి హెచ్ ఎలు నాగరాజు, సంపత్ కుమార్, లక్ష్మి, రాజేశ్వరి, ఎం ఎల్ హెచ్ పి భారతి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికి హాజరై నవవధువులను దీవించిన నాయకులు




ఉరవకొండ, ఆగష్టు 20 (అనంత ప్రభ)
విడపనకల్ మండలం గడేకల్ గ్రామానికి చెందిన మాల్యం అంజినయ్య కుమార్తె,వైసీపీ పార్టీకి చెందిన భీమేష్,హేమంత్ సోదరి మాల్యం శివగంగ వెడ్స్ మధుసూదన్ వివాహం పెన్నహోబిలం దేవస్థానం నందు జరిగినది. ఈ వివాహా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఉరవకొండ వైసీపీ ఇన్చార్జ్ వై.విశ్వేశ్వర్ రెడ్డి,యువ నాయకుడు నిఖిల్ రెడ్డి,విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి,జిల్లా వైసీపీ బీసీ విభాగం నేత సిపి వీరన్న,జడ్పిటిసి హనుమంతు,వైసీపీ నాయకులు కరణం భీమిరెడ్డి,భరత్ రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ రమేష్,వైసీపీ మండల ఉపాధ్యక్షుడు నాగేంద్ర,జిల్లా ఎస్సీ సెల్ నాయకులుసుంకన్న,హంపయ్య,ప్రసాద్,ఉమాశంకర్, రాజశేఖర్, మాధవరెడ్డి, అశోక్ రెడ్డి,ప్రతాప్ రెడ్డిఇతర పార్టీల గ్రామ నాయకులు, తదితరులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

## నేడే పూజా సామాగ్రి అమ్ముకొని హక్కు వేలము



ఆత్మకూరు, ఆగష్టు 20 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో వెలిసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానము లో పూజ సామగ్రి తదితరములు అమ్ముకొను హక్కు వేలము తేది 21-08-2025 గురువారం ఉదయం 11-00 గంటలకు దేవస్థానము ఆవరణలో బహిరంగ వేలము దేవదాయ శాఖ అధికారుల ఉత్తర్వుల లోబడి నిర్వహించబడును . ఆసక్తి గలవారు వేలం పాటలో 10,000/- రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చును . వేలం పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పడుకున్న మొత్తమును చెల్లించి రసీదు పొందవలెను.
అట్లు చెల్లించనిచో తిరిగి వేలం వేయబడును.







# దోసకాయ వలన కలిగే అద్భుత ప్రయోజనాలు

దోసకాయలు ఆరోగ్యానికి అవసరమయ్యే అనేక ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాల యొక్క గొప్ప మూలం. వీటిలో ముఖ్యంగా విటమిన్ సి, విటమిన్ కె మరియు పొటాషియం అధికంగా ఉంటాయి, ఇవన్నీ శరీరంలో ముఖ్యమైన పాత్రలను పోషిస్తాయి.

విటమిన్ సి అనేది యాంటీఆక్సిడెంట్, ఇది హానికరమైన ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది మరియు రోగనిరోధక పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. విటమిన్ కె ఎముకల ఆరోగ్యానికి ముఖ్యమైనది మరియు రక్తం గడ్డకట్టడంలో సహాయపడుతుంది. పొటాషియం ఒక ఖనిజం, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

దోసకాయలు విటమిన్ ఎ, విటమిన్ బి6 మరియు మెగ్నీషియం వంటి ఇతర పోషకాలను కలిగి ఉంటాయి, అలాగే ఫైబర్, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

**దోసకాయలోని ఆరోగ్య ప్రయోజనాలు**

**మెరుగైన జీర్ణక్రియ:** దోసకాయలలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది సాధారణ ప్రేగు కదలికలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది మరియు మలబద్ధకాన్ని నివారిస్తుంది. దోసకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, ఇవి మలం మృదువుగా మరియు సులభంగా బయటకు వెళ్లడానికి సహాయపడతాయి.

**హైడ్రేషన్:** దోసకాయలు 95% కంటే ఎక్కువ నీటిని కలిగి ఉంటాయి, ఇవి హైడ్రేట్‌గా ఉండటానికి మంచి మార్గం. దోసకాయలు తినడం వలన మీరు రిఫ్రెష్ భావనను మరియు శక్తిని పొందవచ్చు, ముఖ్యంగా వేడి వాతావరణంలో లేదా వ్యాయామం తర్వాత తీసుకోవడం చాలా మంచిది.



**బరువు తగ్గడం:** దోసకాయలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. నీరు మరియు ఫైబర్ అధికంగా ఉండటం వలన, ఇది ఎక్కువ కేలరీలు తీసుకోకుండా మీరు పూర్తి మరియు సంతృప్తిగా అనుభూతి చెందడానికి సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడం లేదా బరువు పెరగటానికి ఆహారంలో భాగంగా చేసుకోవడం ఉత్తమం.

**మెరుగైన చర్మ ఆరోగ్యం:** దోసకాయలు చర్మ సంరక్షణ ఉత్పత్తులలో ప్రముఖమైన పదార్థం, ఎందుకంటే వాటిలో విటమిన్ సి మరియు కెఫిక్ యాసిడ్ ఉన్నాయి, ఇవి చర్మపు చికాకు మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దోసకాయలను తినడం వల్ల హైడ్రేషన్ మరియు ముఖ్యమైన పోషకాలను అందించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**ఉబ్బరం తగ్గించడం :** దోసకాయలు శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటాయి, ఇవి కళ్ల చుట్టూ ఉబ్బిన ప్రాంతాన్ని తగ్గిస్తాయి. అందుకే మీరు స్పాలలో లేదా సినిమాల్లో కళ్లపై దోసకాయ ముక్కలను ఉపయోగించడం తరచుగా చూస్తారు.

**దోసకాయతో అందం మెరుగు పరుచుకోవడం ఎలా?**

దోసకాయలు మీ ఆరోగ్యానికి మాత్రమే కాదు, మీ చర్మం మరియు జుట్టుకు కూడా మేలు చేస్తాయి. దోసకాయల యొక్క కొన్ని సౌందర్య ప్రయోజనాలు ఇక్కడ తెల్సుకుందాం:

**చర్మ సంరక్షణ:**

దోసకాయలు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉండే సమ్మేళనాలను కలిగి ఉంటాయి మరియు చికాకు లేదా ఎర్రబడిన చర్మానికి ఉపశమనం కలిగి ఇస్తాయి. దోసకాయ ముక్కలు లేదా రసాన్ని చర్మానికి అప్లై చేయడం వల్ల ఎరుపు మరియు చికాకు తగ్గుతుంది.

# గోరింటాకు ఎర్రగా పండటానికి అరుదైన చిట్కాలు



మహిళలు గోరింటాకు ఎర్రగా పండాలని కోరుకుంటారు గోరింటాకు ఎంత ఎర్రగా పండితే అంత మంచి మొగుడు వస్తాడని చాలామంది నమ్మకం అయితే గోరింటాకు ఎర్రగా అందంగా పండాలి అంటే ఏం చేయాలి అనే ప్రశ్న మన మనస్సులో రావచ్చు. ఈ వ్యాసంలో మీ కోసం గోరింటాకు- మెహందీ ఎలా ఎర్రగా పండేలా చేయాలి అనే దానికి ప్రతిస్పందనగా చక్కని అరుదైన చిట్కాలు

గోరింటాకు పెట్టుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. తర్వాత చేతికి ఎలాంటి తడి లేకుండా చూసుకుని తర్వాత మీకు ఇష్టమైన డిజైన్‌ను మీ చేతుల్లో అలంకరించుకోండి. ఏడు నుంచి ఎనిమిది గంటలు అలాగే ఉంచండి. మీరు గోరింటాకు 12 గంటలు అలాగే ఉంచవచ్చు. అదే సమయంలో గోరింటాకు (మెహందీ) తీసినపుడు చాలామంది నీటితో సబ్బుతో కడుగుతారు అలా కాకుండా నీళ్లు లేదా ఎలాంటి సబ్బు ఉపయోగించకుండా గోరింటాకు ఎండు పోయిన తర్వాత గోరింటాకును అర చేతులను కలిపి రుద్దడం ద్వారా గోరింటాకును తొలగించండి. గోరింటాకు పూర్తిగా తొలగించే వరకు ఇలా చేయండి. ఇలా చేయడం ద్వారా మీరు కొన్ని గంటల ప్రభావాన్ని చూస్తారు మరియు మీరు మెహందీ ఎర్రగా అందంగా ఎక్కువ కాలం ఉంటుంది.

**మెహందీ గోరింటాకు నిమ్మ-చక్కెర రసం**

నిమ్మకాయ-చక్కెర గోరింటాకు రంగును ఎర్రగా చేయడానికి సులభమైన మార్గం. నీటిలో కొద్దిగా చక్కెర ఉడకబెట్టి ఈ మిశ్రమం చల్లారిన తర్వాత ఒక గిన్నెలో తీసుకొని దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. గోరింటాకు ఎండిన తర్వాత ఈ మిశ్రమాన్ని రాయండి. చక్కెర గోరింటాకు చర్మంపై ఎక్కువసేపు ఉండటానికి సహాయపడుతుంది, నిమ్మరసం మెహందీ రంగును మరింత లోతుగా చేస్తుంది. మెహందీ ఆరడం ప్రారంభించినప్పుడు మీరు నిమ్మ-చక్కెర రసాన్ని రాయాలి తద్వారా గోరింటాకు -మెహందీ మీ చేతుల్లో ఎక్కువసేపు ఉంటుంది మరియు గోరింటాకు రంగుని మీ చేతుల మీదకి ఇంకెలా చేసి దాని అందాన్ని కూడా పెంచుతుంది.

# అధిక రక్తపోటును అదుపులో ఉంచాలా?

## పాలలో ఇది కలుపుకొని తాగండి

ప్రపంచంలో అధిక శాతం మంది హైపర్ టెన్షన్ లేదా హైబీపీతో బాధపడుతున్నట్టు అంచనా. చాలామందిలో హై బీపీ తీవ్ర స్థాయికి చేరుకునే వరకు పట్టించుకోరు. ఆ తర్వాత వైద్యుడు వద్దకు పరుగులు తీస్తారు. తలనొప్పి, జ్వరం, ఒళ్ళు నొప్పులు, దగ్గు వంటివి బీపీ పెరిగితే కనిపించే లక్షణాలు. ఒకప్పుడు వయసు పెరిగాక మాత్రమే హైబీపీ వచ్చేది. ఇప్పుడు 18 ఏళ్ల వయసు నుంచి కూడా హైపర్ టెన్షన్ లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి హైబీపీ ఉంటున్నట్టు వైద్యుల అంచనా.

ఇది ఎందుకు వస్తుందో కచ్చితంగా చెప్పలేము. వంశపారంపర్యంగా కూడా హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆధునిక కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం తగ్గించేసింది యువత. ప్రాసెస్డ్ ఫుడ్, పిజ్జాలు, బర్గర్లు, నిల్వచేసిన మాంసం, కూల్ డ్రింకులు, ఫ్రిజ్ లో ఎక్కువ కాలం నిల్వ చేసిన పదార్థాలు తినడం వల్ల కూడా హైబీపీ వస్తున్నట్లు అంచనా. ఉప్పు అధికంగా వాడడం వల్ల హై బీపీ త్వరగా వచ్చేస్తుంది. టెన్షన్ కూడా హైబీపీ వచ్చే అవకాశాన్ని పెంచుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ లో ఎక్కువగా తిరిగేవారు ఈ టెన్షన్ బారిన పడుతున్నారు.

ఆయుర్వేదం ప్రకారం అధిక రక్తపోటు వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలలో అసమతుల్యత వల్ల వస్తుంది. శరీరంలో టాక్సిన్స్ చేరడం, చెడు జీవనశైలి, వ్యాయామం లేకుండా నిశ్చలంగా ఉండడం, జీవక్రియ సరిగా జరగకపోవడం వంటివి కూడా అధిక రక్తపోటుకు కారణాలు. అయితే ఆయుర్వేదంలో అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచే ఒక అద్భుత ఔషధం ఉంది.

ఇదొక్కటి చాలు

హైబీపీ బారిన పడినవారు దాన్ని అదుపులో ఉంచాలనుకుంటే ఆయుర్వేదం చిట్కాను సూచిస్తోంది. ప్రతిరోజు ఉదయం పాలలో రెండు మూడు గ్రాముల అర్జున బెరడు పొడిని కలుపుకొని తాగాలి. ఇది రక్తపోటును తగ్గించడమే కాదు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తివంతమైన ఔషధం.

దీన్ని ఎలా చేయాలంటే

ఈ పానీయాన్ని ఇంట్లో సులభంగా చేసుకోవచ్చు. ముందుగానే అర్జున చెట్టు బెరడు పొడిని కొని ఇంట్లో పెట్టుకోవాలి. ఒక కప్పు పాలను మరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు ఈ పొడిని వేయాలి. ఇలా రోజుకు



రెండుసార్లు ఈ పాలను తాగడం వల్ల మార్పు మీకే కనిపిస్తుంది. రక్త పోటు అదుపులో ఉంటుంది. అలాగే తాజా ఆకుకూరలు, కూరగాయలు తింటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీని వల్ల రక్తపోటు పెరగదు. అర్జున చెట్టు ఎక్కడైనా కనిపిస్తే దాని బెరడు ఒలిచి ఎండబెట్టుకుని పొడి చేసి దాచుకోండి.

# తలనొప్పిగా ఉందా? ఈ చిట్కా పాటిస్తే పెయిన్ కిల్లర్‌తో పనే ఉ



తలనొప్పి అత్యంత సాధారణమైన సమస్య. లోకంలో చాలా మంది మైగ్రేన్ లేదంటే టెన్షన్ వల్ల కలిగే తలనొప్పితో బాధ పడుతున్నారని నార్వేజియన్ నిపుణులు ఒక అధ్యయనం ద్వారా కనుగొన్నారు. పారాసిటమాల్, ఐబుప్రొఫిన్ లేదా ఆస్పిరిన్ వంటి సాధారణ పెయిన్ కిల్లర్స్ తలనొప్పి తగ్గించేందుకు విరివిగా వాడుతున్నారని కూడా అంటున్నారు. ఈ నేపథ్యంలో పలువురు వైద్య నిపుణులు పెయిన్ కిల్లర్ వాడకుండా తలనొప్పి తగ్గించుకునే మార్గాలను వివరించారు.

మెడ కండరాలు బిగుసుకు పోవడం వల్ల కూడా తలనొప్పి వస్తుంది. ఇలాంటి తలనొప్పి తగ్గించుకోవడానికి మెడ కండరాలకు మంచి మసాజ్ ఇస్తే సరిపోతుందట. చాలా సార్లు ఈ చిన్న చిట్కాతో తలనొప్పి తగ్గిపోతుందట. కొన్ని నిమిషాలు కేటాయిస్తే చాలు మెడ కండరాలు బలోపేతం అవుతాయి. మెడ కండరాలు బలంగా ఉంటే తలనొప్పి రాకుండా నివారించవచ్చు. తల మీద చేతిని ఉంచి తలను పక్కకి పది సెకండ్ల పాటు నొక్కి ఉంచడం వల్ల మెడ కండరాలు బలం సంతరించుకుంటాయి.

నీళ్లు ఎక్కువ తాగాలి

డీహైడ్రేషన్ కూడా తలనొప్పికి కారణం అవుతుందని గుర్తుంచుకోవాలి. రోజులో తగినన్ని నీళ్లు తాగడం తప్పనిసరి. కనీసం రోజుకు ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగాలి. ఇలా తగినన్ని నీళ్లు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడం మాత్రమే కాదు, మెదడు కణజాలాలు కూడా ఆరోగ్యంగా, కుంచించుకు పోకుండా ఉంటాయి. మెదడు కణజాలం కుంచించుకు పోతే పుర్రెనుంచి దూరంగా జరగడం వల్ల నాడులు లాగినట్టయి తలనొప్పి వస్తుంది. అలా జరగకూడదంటే తప్పనిసరిగా తగినన్ని నీళ్లు తాగాలి.

సరిపడా నిద్ర తప్పనిసరి

తిండి, నిద్ర, శ్రమ, జీవిత నాణ్యతను నిర్ణయిస్తాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఏది తగ్గినా ఆరోగ్యానికి మంచిది కాదు. నిద్ర సరిపడినంత లేకపోతే మొదట కనిపించే లక్షణం తలనొప్పే. 18 నుంచి 80 సంవత్సరాల మధ్య వయసున్న అందరూ 6 నుంచి 11 గంటల పాటు నిద్ర పోవాల్సిందేనని నిపుణులు సలహా ఇస్తున్నారు. కనీసం 7 నుంచి 9 గంటల పాటు నిద్రపోవాల్సి ఉంటుందట. నిద్ర శరీరానికి విశ్రాంతిని ఇచ్చి మెదడు తిరిగి రెజువనేట్ కావడానికి దోహదం చేస్తుంది. అందువల్ల తలనొప్పి రాకుండా చేస్తుంది.

# పిసిఓఎస్ సమస్యతో బాధపడే మహిళలు తినాల్సిన, తినకూడని ఆహార పదార్థాల జాబితా ఇదిగో



పిసిఓఎస్ సమస్యతో బాధపడే మహిళలకు ఏం తినాలి? అన్న విషయంలో చాలా సందేహాలు ఉంటాయి. పిసిఓఎస్ లేదా పాలీ సిస్టిక్ ఓవరీ సింద్రోమ్ అనేది ప్రపంచవ్యాప్తంగా 10 శాతం కంటే ఎక్కువ మంది మహిళలను వేధిస్తున్న హార్మోన్ల రుగ్మత. పిసిఓఎస్ ఉన్న మహిళల్లో ఆండ్రోజన్ హార్మోన్ అధిక స్థాయిలో ఉత్పత్తి అవుతుంది. ఇది ఒక మగ హార్మోను. ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోతాయి. అంతేకాదు టైప్2 డయాబెటిస్, రక్తపోటు, డిప్రెషన్ వంటివి వీరిలో త్వరగా వస్తాయి. జుట్టు అధికంగా పెరగడం, మొటిమలు రావడం, బరువు త్వరగా పెరగడం, పీరియడ్స్ సరిగా రాకపోవడం వంటివి కూడా వీరిలో ఎక్కువగా కనిపిస్తాయి. గర్భం ధరించడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. అందుకే పిసిఓఎస్ సమస్యతో బాధపడుతున్న మహిళలు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి.

**పాలకు బదులు**

ఈ సమస్యతో బాధపడుతున్న మహిళలు పాల వినియోగం వల్ల మరింతగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. 2013లో చేసిన అధ్యయనం ప్రకారం తక్కువ పాల ఉత్పత్తులను తీసుకునే వారితో పోలిస్తే, ఎక్కువ మొత్తంలో పాల ఉత్పత్తులను వినియోగించే పిసిఓఎస్ స్త్రీలు ఇన్సులిన్ నిరోధకతను అధికంగా కలిగి ఉంటారు. అయితే వ్యక్తికి వ్యక్తికి ఈ ఫలితం భిన్నంగానే ఉన్నట్టు కూడా అధ్యయనం చెప్పింది. పాల ఉత్పత్తులు మీకు సరిపడకపోతే ప్రత్యామ్నాయంగా ఓట్స్ పాలు, బాదం పాలు, సోయా పాలను ఎంచుకోవడం మంచిది. పనీర్‌కు బదులుగా సోయాతో చేసిన టోఫూను తినవచ్చు.

**ఉడికించినవే**


వేయించిన ఆహారాలు, కాల్చిన ఆహారాలలో ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. క్యాలరీలు కూడా ఎక్కువే. వీటిని తినడం వల్ల పిసిఓఎస్ సమస్య పెరుగుతుంది. ఇన్సులిన్ నిరోధక శక్తి మరింతగా దిగజారుతుంది. కాబట్టిపిసిఓఎస్ సమస్యతో బాధపడుతున్న మహిళలు వేయించిన, కాల్చిన ఆహారాలకు దూరంగా ఉండాలి. ఉడికించిన ఆహారాన్ని ఎప్పుడు ఎంచుకోవాలి.

AP 4PG 21 08 2025 THURSDAY qxp_Layout 1 21-08-2025 05:30 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే ఆషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com